సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మంగళవారం 02
ఏప్రిల్ 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# కోట్లలో.... కొల్లగొట్టారా.....?







-నిబంధనలకు తిలోదకాలు

-వెలుగు చూస్తున్న వాస్తవాలు

-దొంగ బిల్లులతో దందా సాగిస్తున్నారా...?

-వేయింగ్ మిషన్ వాడిందే లేదు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అడుగడుగునా నియమ నిబంధనలకు తిలోధకాలిచ్చారు.రీచ్ కు అనుమతులు ఉన్నాయి అన్న విషయం మినహాయిస్తే ప్రతిదీ వారి ఇస్తరాజ్యమే సాగింది. చూపుడుకే వేయింగ్ కాటా మిషన్ ఒక్కనాడు దానిని ఉపయోగించిన దాఖలానే లేవు.అనుమతులు ఓచోట త్రవ్వకాలు పెన్నాలో ప్రతి చోట. ఇలా యంత్రాలతో త్రవ్వకాలు జరిపారు కోట్లు కొలగొట్టారా అన్నది నేడు చర్చగా సాగుతోంది.దొరకనంత సేపు దొరే... దొరికాకే దొంగ అన్న చందంగా ఉంది అనంతసాగరం మండలం పీకే పాడు ఇసుక రీచ్ మైనింగ్ నిర్వాహం.యంత్రాలతో మైనింగ్ చేయరాదని ఉన్న స్పష్టమైన ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి నిన్నటి వరకు అంతా మా ఇష్టం అన్నట్లుగా సిలికాను నిలువు దోపిడీ చేశారు. దాడులు చేపట్టి రెవిన్యూ అధికారులు గుట్టు రట్టు చేయడంతో మొన్నటి వరకు మనల్ని ఎవర్రా ఆపేది అన్న నిర్వాహకులు నేడు మౌనం వహించారు. ఈ నేపథ్యంలో రీచ్ నిర్వహణపై మరెన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లోటుపాట్లపై ఆరా తీయగా మరెన్నో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి.

**దొంగ వే బిల్లులతో దందా సాగిస్తున్నారా?**

పడమటి ఖమ్మంపాడు రీచ్ లో మైనింగ్

మిగతా 2లో

## చంద్రబాబు దుర్మార్గపు నైజం మళ్ళీ బయటపడింది

-ముసలివాళ్లు ఎండలో క్యూలో నిల్చుకోవాల్సిన పరిస్థితి తెచ్చాడు

- ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

...ముసలివాళ్ళ పింఛన్లు ఆపడం చంద్రబాబు దుర్మార్గపు చర్య- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

-ఇంతకంటే నీచమైన చర్య మరొకటి ఉండదు

- ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



**నెల్లూరు (మేజర్ న్యూస్)**చంద్రబాబు నాయుడు మేకవన్నె పులి వంటి వాడిని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మరోసారి రుజువైందని ఆ విషయాన్ని రాష్ట్ర ప్రజలందరు ఒకసారి గమనించాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. పేదవాళ్లకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి పెద్ద బిడ్డగా ప్రతినెల ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకు కల్లా నిస్వార్ధ ప్రజా సేవకులు వాలంటీర్ల ద్వారా అందిస్తున్న పింఛన్ ను కోర్టులకు వెళ్లి

మిగతా 2లో

## ఉదయగిరిని సిరుల గిరిగా చేద్దాం.

- తెలుగుదేశం హయాంలోనే మహిళలకు పెద్దపీట..!

-అక్క చెల్లెమ్మలు అవ్వ తాతలు ఆశీర్వదించండి..!

-మహిళా సదస్సులో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!



**వింజమూరుమేజర్ న్యూస్** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని ఉదయగిరిని సిరుల గిరిగా చేసుకుందామని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు.వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో

మిగతా 2లో

## ప్రజాస్పందన అద్భుతం

- నాన్న ద్వారానే అభివృద్ధి సాధ్యం

- ఆదాల హిమబిందు

2లో



## వ్యాపార ప్రాంగణాల్లో చెత్త బుట్టలు తప్పనిసరి

షాపుల యజమానులకు జరిమానా విధిస్తాం

- ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



## చంద్రబాబునాయుడుని సీఎం చేయడమే మా లక్ష్యం

- టిడిపి అభ్యర్థుల విజయానికి తామంత కృషి చేస్తాం

- మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

- వి పి ఆర్ దగ్గర నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి తామంతా కృషి చేస్తామన్నారు. సోమవారం

మిగతా 2లో

# చంద్రబాబు దుర్మార్గపు నైజం మళ్ళీ బయటపడింది

మరి చంద్రబాబు నాయుడు ఆపించడంలి మరోసారి చంద్రబాబు నాయుడు అసలు రూపం బయటపడిందని, ఇటువంటి దుర్మార్గపు చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. నడవలేని దివ్యాంగులు, సత్తువలేని ముసలివాళ్లు మళ్లీ క్యూలో నిల్చని ఎర్రటి ఎండలో ఉండాల్సిన పరిస్థితిని నేడు చంద్రబాబు నాయుడు కోర్టులకు వెళ్లి మరి పింఛన్లు ఆపివేయడం దారుణమనిలి, ప్రజలందరూ గమనించి రానున్న ఎన్నికల్లో ఇటువంటి ప్రజా సంక్షేమ అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు నాయుడుకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంకు విచ్చేసిన నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. దారి పొడవునా అడుగడుగునా పూలవర్షంతో 41వ డివిజన్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు అపూర్వ స్వాగతం అందించారు. సోమవారం సాయంత్రం 41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్ తదితరుల ఆధ్వర్యంలో డివిజన్లో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వందలాదిమంది ప్రజలు ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వెంట స్వచ్ఛందంగా వచ్చి అడుగులో అడుగు వేస్తూ నడవడం విశేషం. ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల యొక్క యోగక్షేమాలను అడుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనం తమకు అందింది అంటూ ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్వయంగా తెలియజేయడం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వస్తున్న స్పందన పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన తమకు ఎంతో ఆధరాభిమానాలు చూపి ఘన స్వాగతం అందించిన డివిజన్ లోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, 41వ డివిజన్ వైఎస్సార్సీపీ నాయకులు బి ప్రదీప్ కుమార్ రెడ్డి, బీ.ప్రదీప్ కుమార్ రెడ్డి,వేలూరు గోపి ప్రసాద్, శీను, ఏడుకొండలు, రాజా, మధు యాదవ్ మణికంఠ, అరుణమ్మ, మల్లి, శ్రీనివాస్, ప్రసాద్, కొండమ్మ, అభిషా రెడ్డి, సావిత్రమ్మ, మహేష్, సతీష్, కిషోర్ తదితరులతోపాటు పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు తాళ్లూరు అవినాష్, యాకశిరి వాసంతి జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసు నాయుడు, వైసీపీ నాయకులు లంక రామ శివారెడ్డి, స్వర్ణ వెంకయ్య, యాకశిరి శరత్ చంద్ర, పాతపాటి ప్రభాకర్, పఠాన్ అస్లాం ఖాన్, నాయబ్ రసూల్, జాకీర్ డివిజన్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉదయగిరిని సిరుల గిరిగా చేద్దాం.

ఉన్న తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు మహిళా శక్తి మహిళా నేతల తో కలిసి కాకర్ల సురేష్ సోమవారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాతంత్రం తీసుకొస్తానని తెలుగుదేశం పార్టీ హయాంలోని మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు ఏ పార్టీలో లేని స్వేచ్ఛ గౌరవం తెలుగుదేశం పార్టీలో ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రాగానే ఎనిమిది మండలాల్లో పరిశ్రమల స్థాపించి మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే ఆ కుటుంబాలు బాగుపడతాయన్నారు. ఎన్నో కుటుంబాలు సరైన ఉపాధి లేక విచ్ఛిన్నం అవుతున్నాయన్నారు. గత రెండు సంవత్సరాలు కాలంగా మహిళల కోసం టైలరింగ్ బ్యూటిషన్ కోర్సులు నిర్వహించి వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేశానన్నారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని కాకర్ల సురేష్ గురించి ఇటువంటి సమయంలో చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గడిచిన కాలంలో ఎవరు ఏం చేశారు ఎవరు వస్తే ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుంది. ఉపాధి దొరుకుతుందో ఆలోచించుకోవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, నాయకత్వం గురించి తెలుసుకుని మిగతా వారికి తెలియపరిచి తెలుగు దేశాన్ని ఆదరించేలాగా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించాలన్నారు. ముఖ్యంగా యువతి కోసం నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ గారు డిజైన్ చేసిన కలలకు రెక్కలు డాట్ కం గురించి తెలియజేయాలన్నారు. నగదు ఇవ్వడం ద్వారా ప్రజలు ఆర్థికంగా ఎదగలేరని డబ్బులు ఎలా సంపాదించాలో నేర్పించాలన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ముస్లిం మైనార్టీ మహిళలు కూడా ఆలోచించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లింలకుఅన్ని రకాల సౌకర్యాలు అందాయి అన్నారు. రాజకీయాలు చేసేందుకు నేను రాలేదని సర్వీస్ చేసేందుకు వచ్చానని ఆదరించి ఆశీర్వదించాలని కాకర్ల సురేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో సీతారాంపురం మాజీ జడ్పిటిసి సభ్యులు కలివేలజ్యోతి ఎస్టీ సెల్ అధ్యక్షురాలు జయలక్ష్మి మహిళా అధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శి శాంతమ్మ అరుణ మనీషా నాదెండ్ల రమాదేవి అంకమ్మ రాజేశ్వరి శాంతి ప్రసన్న మహిళా నేతలు తదితరులు ఉన్నారు.

# వ్యాపార ప్రాంగణాల్లో చెత్త బుట్టలు తప్పనిసరి

**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని వ్యాపార వాణిజ్య ప్రాంగణాలలో చెత్త బుట్టలను తప్పనిసరిగా ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ జరిమానాలు విధిస్తామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. స్థానిక చిన్న బజారు, పెద్ద బజారు తదితర ప్రాంతాల్లో ఫ్రూట్స్ దుకాణాలను డాక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహకులతో ఆయన మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య ప్రాంగణాలలో చెత్త బుట్టలను తప్పనిసరిగా వినియోగించాలని, వాటిపై నగర పాలక సంస్థ కేటాయించిన లోగో స్టిక్కర్ ను అతికించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో విసర్జిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ హెచ్చరించారు.

డ్రైను కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల మురుగు నీటి ప్రవాహంలో అడ్డంకులు ఏర్పడుతాయని, ప్రతిఒక్కరూ క్రమశిక్షణగా సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. అనంతరం డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైను కాలువల్లో పూడికతీత పనులను డాక్టర్ పర్యవేక్షించారు.

రంజాన్ పండుగ నేపథ్యంలో నెల రోజులపాటు జరగనున్న ఉపవాస దీక్షలకు మసీదుల వద్ద అవసరమైన పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. స్థానిక చిన్న బజార్, కోటమిట్ట ప్రాంతాల్లోని మసీదుల వద్ద జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను డాక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మసీదుల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచి, స్థానికంగా బ్లీచింగ్, సున్నం చల్లే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు జరిపితే దుకాణాలను శాశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్టవ్యతిరేకమైన చర్యలని ప్రజలంతా అవగాహన పెంచుకుని, బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. నిషేధిత ఉత్పత్తులపై తమకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ తెలియజేసారు.

# చంద్రబాబునాయుడుని సీఎం చేయడమే మా లక్ష్యం

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గత 20 సంవత్సరాలుగా రాజకీయాల్లో నిబద్ధతతో పనిచేస్తున్నానని, ఎప్పుడు కూడా తప్పు చేయలేదని, పార్టీ ఆలోచన చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నడుచుకోవడం మాత్రమే చేస్తున్నారని తెలిపారు. గత కొద్ది రోజులుగా ప్రజల్లో, స్నేహితులలో , అభిమానులలో ఉన్న అపోహాలు, ఆరోపణలను విని మనస్థాపనతో తమపై ఉన్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని మీడియా ముందుకు రావడం జరిగిందన్నారు. మా కులదైవం వెంకటేశ్వర స్వామి సాక్షిగా దగ్గర్నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని ఆయన చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీ తీసుకున్న నిర్ణయంపై శిరోధార్యంగా ముందుకు పోతామని, నెల్లూరు ఎంపీగా పోటీ చేసే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నుంచి ఫోటో చేస్తున్న ప్రశాంతి రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పార్టీ అభిమానులు, నాయకులు, మా శ్రేయోభిలాషులు తనని ,తన కుమారుడిని అర్థం చేసుకొని మా మీద వచ్చిన ఆరోపణలు నమ్మవద్దని తెలుపుతున్నామన్నారు.

## కోట్లలో.... కొల్లగొట్టారా.....?

చేసేందుకు అనుమతి పొందిన కంపెనీ ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, విజయవాడ. అయితే వే బిల్లులు మాత్రం గతంలో జయ ప్రకాష్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుమీద నేటికీ దొంగ బిల్లులు ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. గతంలో మైనింగ్ చేస్తున్నది పీకే పాడు ఇసుక రిచ్ లో కాగా మర్రిపాడు యార్డు నుంచి ఇసుకను లోడ్ చేసుకుంటున్నట్లు జయప్రకాష్ ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ అని పొందుపరిచి ఉన్న బిల్లులను గతంలో గ్రామస్తులు పట్టుకున్నారు. అప్పట్లో ఇదేం అని ప్రశ్నించగా అన్ని మీకు చెప్పాల్సిన పనిలేదని పోలీసుల ద్వారా తమ నిరసనలను అలచివేయడం జరిగిందని పీకే పాడు గ్రామ కూలీలు వాపోతున్నారు. అలాగే నేడు ప్రస్తుత రీచ్ లో వేయింగ్ మిషన్ ఏర్పాటు చేసి ఉన్న ఏనాడు ఇసుకతో ఉన్న వాహనాలను కాటా వేసిన దాఖలాలే లేవు. కారణం పొందిన మెట్రిక్ టన్నుల అనుమతి కంటే ఎక్కువగా లోడ్ కలిగి ఉండటమే. అదనంగా ఉన్న ఆ ఇసుకను ప్రభుత్వ ధర కంటే అధికంగా అమ్మి అదనంగా నిర్వాహకులు కాసుల పంట పండించుకున్నారు.ఆ అదనపు టర్నోజీ ఇసుక లెక్కల లావాదేవీల కంటూ స్థానికంగా ఉన్న కొందరి యువకులకు అదనపు ఉద్యోగాలు కల్పించారు. వచ్చిన అదరపు ఆదాయంలో కమిషన్ ప్రాతిపదికన పంపకాలు చేసుకున్నారు. ఇక త్రవ్వకాల విషయానికి వస్తే మూడు మీటర్ల మేర అనగా 9 అడుగుల లోతు వరకు మాత్రమే ఒకచోట లేబర్ తో మైనింగ్ జరపాలి. అయితే మైనింగ్ కోసం భారీ యంత్రాలను వాడటం గమనార్హం. త్రవ్వకాలు చేయడానికి ఉపయోగిస్తున్న నాలుగు హిటాచి యంత్రాలకు వారికి అనుకూల మార్పులు చేయించారు. ఆ వాహనాలకు సాధారణంగా పళ్ళతో ఉన్న బకెట్ లు ఉంటాయి.అయితే వాటి స్థానంలో పదునైన బ్లేడ్ తరహాలో ఉన్న బకెట్ లను ఫిట్ చేశారు.వీటితో ఒక్కసారిగా రెండు నుంచి మూడు టన్నుల అధిక మొత్తంలో ఇసుకను తవ్వే వీలు ఉంటుంది. ఈ తరహా వీరి చేష్టలతో తీసిన చోటే పదేపదే ఇసుకను వెలికితీయడం తో 20 నుంచి 30 అడుగుల గోతులు పడ్డాయి. నేడు ఆ ప్రాంతాలు రొయ్యల పొండ్లను, చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. అంతేకాక ఇసుక దందాకు వాహనాల రవాణాకు వీలుగా రోడ్డును సరిచేసేందుకు అక్రమంగా ప్రాజెక్టు వద్ద గల డంపింగ్ యార్డ్ ప్రాంతంలోని రాళ్ళను స్థానిక ట్రాక్టర్లతో 100 ట్రిప్పుల దాకా వినియోగించుకున్నారు.

**రీచ్ కు అనుమతులు ఎలా ఇచ్చారో?**

పడమటి ఖమ్మంపాడు పంచాయతీ పరిధిలోని ప్రాంతంలో సీజేఎఫ్ భూములకు దిగువున పెన్నా నదిలో గ్రామానీ కంటూ కొంత పరిధి ఉంది. గత రీచ్ నిర్వాహకుల కు అనుమతులు పొందిన సమయంలో కేవలం 12.34 హెక్టార్లలో మాత్రమే మైనింగ్ పరిధి పంచాయతీలోకి వస్తుంది.మిగిలినది గ్రామపంచాయతీకి సంబంధం లేదని గతంలో అధికారులు తేల్చి ఉన్నారు. అయితే వారు గతంలోని నిర్వాహకులు రీచ్ లో మైనింగ్ పూర్తి చేసిన తర్వాత ఆ ప్రాంతంలో ఇక మైనింగ్ కి అవకాశం లేదు. ఎందుకంటే వాల్టా నిబంధనల ప్రకారం పీకే పాడు రీచ్ పరిధిలో ఇసుకే లేని పరిస్థితి.అయితే నేడు మైనింగ్ శాఖ ఈ ప్రతిమ కంపెనీకి అనుమతులు ఎలా ఇచ్చారు అన్న అనుమానపు వ్యాఖ్యలు ఆసక్తిని రేకిత్తిస్తోంది. ప్రస్తుతం రీచ్ నిర్వాహకుల త్రవ్వకాల పరిధిని చూస్తే పంచాయతీని దాటి మరి ఇతర మండలంలోనికి అన్యాక్రాంతంగా చొచ్చుకు వెళ్లిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా వీరి నిర్వహణ కారణంగా కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తి అడ్డు అదుపు లేకుండా కొల్లగొట్టినట్లు అయింది. హద్దులు దాటి సరిహద్దులను చెరిపేసి పదరా పోదాం పైపైకి అన్న చందంగా ఉన్న వీరి దోపిడీకి పూర్తిస్థాయి చెక్ ఎప్పుడు పడుతుందో అని గ్రామస్తులు, మండల ప్రజలు, రైతులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజాస్పందన అద్భుతం

**నెల్లూరు ( మేజర్ న్యూస్ )**ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం తీరుపై ప్రజల నుండి వస్తున్న స్పందన అద్భుతంగా ఉందని నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ లోని 28వ డివిజన్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో చూసిన నెల్లూరు వేరని ఇప్పుడు చూస్తున్న నెల్లూరు వేరే విధంగా అభివృద్ధి చెందిందని ఆ అభివృద్ధికి నాన్న కారణమని తాను భావిస్తున్నట్లు ఆదాల హిమబిందు చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో 28వ డివిజన్ వైస్సార్సీపీ ముఖ్య నాయకులు సురేష్ రెడ్డి, వెంకట శ్రీధర్, రమణయ్య, కృష్ణ ప్రసాద్, మల్లికార్జున, కృష్ణమోహన్ రెడ్డి, భార్గవి రెడ్డి, మోహన్ నాయుడు, శివరామ కృష్ణా తదితరులతోపాటు రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, నాయకులు రొంపిచర్ల సుబ్బారెడ్డి, దారా వంశీ, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు నడిమూరు నందలి శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ దేవతలకు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు ఉదయాన్నే అభిషేకములు జరిపించి స్వామి వారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని కాయ కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు ఈ కార్యక్రమాలను గురువారెడ్డి పర్యవేక్షించారు

## గడపగడపకు ఎమ్మార్పీఎస్



**రాపూరు మేజర్ న్యూస్** రాపూరు మండలం రావిగుంటపల్లి అరుంధతియ్యావాడలో గడపగడపకు ఎమ్మార్పీఎస్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందయ్య మాదిగ గ్రామంలోని మాదిగ పెద్దలతో సమావేశమయ్యారు మాదిగలను విస్మరించిన వైకాపాకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని రాపూరు మండలంలో బలమైన సమాజ వర్గం మాదిగలు ఉంటే రాజకీయంగా మాదిగల ప్రాధాన్యత ఇవ్వలేదని మాదిగల ఉనికే లేకుండా చంపేశారని అవివేదన వ్యక్తం చేశారు వైకాపాను ఓడిస్తేనే మాదిగల ఆత్మగౌరవం వస్తుందని అందుకు మాదిగ జాతి సిద్ధం కావాలని రాపూరు మండలం అన్ని గ్రామాలలో తిరిగి పర్యటన చేస్తామని తర్వాత నియోజకవర్గంలో అన్ని మండలాలు గ్రామాల్లో తిరిగి మాది జాతిని చైతన్యం చేస్తానని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దలు, కె.వి వెంకటసుబ్బయ్య ఎల్ అజయ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్పెషల్ డ్రైవ్ ద్వారా డ్రైను కాలువల పూడికతీత

### -ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో భాగంగా అన్ని డివిజన్లలో డ్రైను కాలువల పూడికతీతకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పనులను పర్యవేక్షిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలియజేసారు. స్పెషల్ డ్రైవ్ జరుగుతున్న కంసాలి వీధిలో పూడికతీత పనులను డాక్టర్ సోమవారం పర్యవేక్షించారు. మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లు వేయడం వల్ల పారుదలకు అంతరాయం కలిగి దుర్వాసన వ్యాపిస్తుందని తెలిపారు. అపరిశుభ్ర వాతావరణం దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుందని, వివిధ అంటు రోగాలకు కారణమవుతాయని డాక్టర్ వివరించారు. పూడికతీత పనులను అన్ని డివిజనుల్లో నిరంతరం పర్యవేక్షించేలా సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసామని డాక్టర్ వెంకట రమణ తెలియజేసారు.

# ఎంతో అంకితభావంతో పనిచేశారు

**- మీ సేవలను ఎప్పటికీ పోలీస్ శాఖ గుర్తించుకుంటుంది**

**- పదవి విరమణ పొందిన సిబ్బందిని సన్మానించిన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి**



**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)**ఎంతో అంకితభావంతో పనిచేశారు.. మీ సేవలను ఎప్పటికీ పోలీస్ శాఖ గుర్తించుకుంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు.పదవి విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ ఘన వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సేవలు మరువరానివి. మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందనీ,ఏవోగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన ఎం విజయ్ కుమార్ , అదేవిధంగా హెడ్ కానిస్టేబుల్ బి. వెంకటేశ్వర్లు , పోలీస్ స్టోర్ నందు విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్ పి.గౌరీ మోహన్ లను ను సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు వారి కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో జ్ఞాపికతో పూలమాలలతో సత్కరించి, వారి సేవలను కొనియాడి, ఆత్మీయ వీడ్కోలు పలికారు.సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమని, ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారని, మనమంతా ఒకే పోలీసు కుటుంబమని తెలిపారు.శేష జీవితాన్ని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ గడపాలన్నారు.తల్లితండ్రులు పడే కష్టాన్ని గుర్తించి, వారి ఆశయాలను మీ ఆశయాలుగా చేసుకుని, వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపుతారని ఆశిస్తున్నానన్నారు. తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవడం పిల్లల బాధ్యత.. ఓపికతో బాగా చూసుకోండి..పదవీవిరమణ పొందాక వ్యాయమ క్రియలు, పుస్తక పఠనం వంటి ఆసక్తి గల అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. ఆరోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా అధిక సమయం గడపాలనీ,ఎటువంటి అవసరమైన సంప్రదించండి... ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తాన్నారు.మమ్మల్ని ఘనంగా “ఆత్మీయ వీడ్కోలు” పలకడం, సత్కరించడం మా జీవితంలో ఎన్నటికీ మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ యస్.పి.(క్రైమ్స్) ప్రసాద్, శ్రీనివాసరావు, పోలీస్ అసోసియేషన్ నాయకులు , అధికారులు, సిబ్బంది పదవీ విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలోకి భారీ వలసలు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్'-** కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెం వైఎస్ఆర్సిపి కి చెందిన 500 మంది పైగా నేతలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు సోమవారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరారు. మండలం నుంచి ఇటీవల వైఎస్ఆర్సిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వవ్వేరు బ్యాంక్ మాజీ చైర్మన్ ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో 500 మంది కోవూరులో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫామ్ హౌస్ లో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంత రెడ్డి పచ్చ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సర్పంచులు రేబాల గ్రామ సర్పంచి లఘు తోటి భాగ్యలక్ష్మి, చెల్లాయి పాలెం సర్పంచ్ రజిని, కాగులపాడు సర్పంచ్ జ్యోతి చిన్నమ్మ, రేబాల మైనార్టీ నేతలు రియాజ్ నాయకులు కృష్ణారెడ్డి రామిరెడ్డి శ్రీనివాస తో పాటు వందలాదిమంది కార్యకర్తలు చేరారు. చెల్లాయి పాలెం వైఎస్ఆర్సిపి నేత తమ్మిరెడ్డి మల్లికార్జున తో పాటు వందలాది మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఇసుక పాలెం నుంచి కావలి వెంకటేశ్వర్లు బుచ్చిరెడ్డిపాలెం నుంచి ఇప్ప గుంట సుధాకర్ రెడ్డి, (పటేల్ రెడ్డి) కాగులపాడు నుంచి చీమల జనార్ధన్ మహేష్ పలువురు వైఎస్ఆర్సిపి నేతలు ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కామాక్షితాయి దేవస్థానం మాజీ చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని కొట్టాలు నాగమాపురం గ్రామాల నుంచి 100కు పైగా వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మన పార్టీలో వస్తున్న నేతలు, కార్యకర్తలు లను చూస్తుంటే ఎన్నికల్లో భారీ మెజార్టీ వస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. తనను సోదరిగా భావించి తన పట్ల అభిమానం చూపుతున్న నేతలు, కార్యకర్తలను చూస్తుంటే ఆనందంగా ఉందని తెలిపారు. పాత నేతలు, కార్యకర్తలతో కొత్తగా వచ్చినవారు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తను, మన నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబును గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుపుకోవాలని కోరారు. వవ్వేరు బ్యాంక్ మాజీ చైర్మన్ ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాత కొత్త వారిని ఒక్కతాటిపై నడిపించేందుకు ఐదుగురు సభ్యులతో కమిటీ వేశామని వారు గ్రామాలలో సమస్యలు గుర్తించి వాటిని తీర్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. కార్యకర్తలు ఏ సమస్యలు వచ్చిన వెంటనే కమిటీ సభ్యులు దృష్టికి తీసుకొని రావాలని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరాలకు పైగా కోవూరు నియోజకవర్గంలో అవినీతి ఫెచ్యూరిలిందని తెలిపారు. దీనికి విసిగిన వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో మంచి మెజార్టీతో వేమిరెడ్డి దంపతులను గెలిపించాలని కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురా శ్రీనివాసులరెడ్డి,, కౌన్సిలర్లు అందే ప్రత్యూష, కళ్యాణ్ బత్తల హరికృష్ణ ,ఎం వి శేషయ్య, పుట్ట ధనలక్ష్మి, రంగనాథం, ఎంపీపీ మందేపల్లి శ్రీనివాసులు, సర్పంచ్ కందికట్ పెంచలయ్య, గద్దె నరసింహారావు, వెంకటరత్నం, గోపి, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పెన్నాబద్వేల్ పాఠశాలలో సరస్వతీ పూజ

**కలువాయ మేజర్ న్యూస్** మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బద్దెవోలు న్యూ కాలనీ నందు సరస్వతి పూజ, వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విద్యాశాఖధికారులు బాలకృష్ణారెడ్డి , శేషగిరి రావు . పాల్గొని ప్రభుత్వ పాఠశాలల నందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో మానసిక శక్తిసామర్థ్యాలు రూపొందుతాయని తద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లూరు కృష్ణారెడ్డి , సి ర్ ఎం టి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆనం"తో "సోమిరెడ్డి" బేటీ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని తన నివాసంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనంను సోమిరెడ్డి శాలువాతో ,పుష్పగుచ్ఛంలతో సన్మానించారు. అనంతరం ఇరువురు ఎన్నికలు, రాజకీయపరిణామాలు, వ్యూహాలు తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో పరిణామాలు, ఆత్మకూరు, సర్వేపల్లి నియోజకవర్గాల పరిస్థితులు గురించి చర్చించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కూడా రామనారాయణరెడ్డికి బాగా అనుచరగణం, బంధువర్గం ఉన్న విషయం తెల్పిందే. దాంతో సోమిరెడ్డి తమ నియోజకవర్గంలో సహకరించాలని ఆనంను కోరారని తెలుస్తోంది.

## . టిడిపి గూటికి చేరిన "నలిశెట్టి"బృందం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మాజీ ఉపమండలాధ్యక్షుడు, పట్టణంలో ప్రముఖుడు,వైసిపి నాయకుడు నలిశెట్టి శ్రీనివాసులు(కూరగాయలశ్రీనయ్య) తమ అనుచరులు, బంధుమిత్రులతో తెలుగుదేశం గూటికి చేరుకున్నారు. ఆదివారం రాత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన శ్రీనివాసులు,తమ అనుచరులు తెలుగుదేశంలో చేరారు. ఆనంతో సుదీర్ఘంగా చర్చించారు. శ్రీనయ్య వార్డుమెంబరుగా, ఎంపిటిసి మెంబర్‌గా, ఉపమండలాధ్యక్షుడుగా వ్యవహరించారు. సీనియర్‌నాయకుడుగా అధిక అనుచరగణం, బంధుమిత్రలు కలిగిన నాయకుడుగా ఉన్నారు. ఆయన చేరిక పలువార్డుల్లో ప్రభావం బాగా చూపనుంది. శ్రీనయ్యతోపాటు ఆత్మకూరు మేజర్‌పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ నలిశెట్టి తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి నేతలతో 'ఆనం " భేటీ



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో బీజెపి నేతలతో మాజీ మంత్రి,ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్య ఆనం రామనారాయణరెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు.తమ కార్యాలయానికి వచ్చిన ఆనం. రామ్ నారాయణ రెడ్డి కు వారు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఆత్మకురు నియోజకవర్గం బిజెపి పార్టీ కన్వీనర్ కంది మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమమునకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎన్ డి ఏ కుటమిలో ఉన్న మిత్రపక్షాల సహకారం కోరుతూ బిజెపి పార్టీ కార్యాలయంలోని నాయకులను తన గెలుపుకు సహకరించవలసిందిగా రామనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.తమ మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని తమ పార్టీ నాయకులతో కలిసి అసెంబ్లీ పార్లమెంటు అభ్యర్థులకు పూర్తి మద్దతు తెలుపుతామని బిజెపి పార్టీ శ్రేణులు తెలిపారు.ఈ కార్యక్రమం లో పలువురు బీజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచిబోధనతోనే విద్యార్థులకు బృహత్తర అవకాశాలు -ఎమ్మెల్యే పర్వతరెడ్డి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో మంచి నాణ్యమైన, క్రమశిక్షణతో కూడిన బోధన గావిస్తే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందగలరని శాసనమండలిసభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి ఆత్మకూరులోని ప్రగతి ఇంగ్లీషుమీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవ కార్యక్రమం అత్యంత కోలాహలంగా, విద్యార్థుల ఆనందోత్సాహాలమధ్య ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన ప్రగతి ఇంగ్లీషుమీడియం స్కూల్లో రామ్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ అమరావతి దంపతులు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తూ ఉత్తమమైన, క్రమశిక్షణతో కూడిన విద్య అందిస్తుండడం అత్యంత అభినందనీయమన్నారు. మరో అతిథి అపుస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు నేతాజీసుబ్బారెడ్డి మాట్లాడుతూ రామ్మోహన్‌రెడ్డి–అమరావతి దంపతులు నిరంతరం స్కూల్లోనే ఉంటూ పర్యవేక్షిస్తూ విద్యార్థులకు చక్కని బోధ అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్.రమణారెడ్డి, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, అపుస్మా రాష్ట్ర సంయుక్తకార్యదర్శి ఈగా భాస్కరరెడ్డి, ఆత్మకూరు డివిజన్ అధ్యక్షుడు జి.ప్రభాకర్, తదితరులు



అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకొని అలరించాయి. అతిథులు చంద్రశేఖర్‌రెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి తదితరులను రామ్మోహన్‌రెడ్డి–అమరావతి దంపతులు శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిద ప్రాధాన్యతల విద్యార్థులకు బహుమతీప్రధానం గావించారు. ఈకార్యక్రమం ఆధ్యంతం అత్యంత కోలాహలంగా సాగింది. పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది,

# శ్రీవెంకటేశ్వరస్వామిఆలయంలో మహాకుంభాభిషేకమహొత్సవం

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు పట్టణంలోని కొలగానిధర్మసత్రం ఏరియాలోని శ్రీశ్రీశ్రీ పద్మావతిగోదాసమేతవెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మించి 12సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈదపా వార్షికోత్సవాన్ని శ్రీ వెంకటేశ్వరస్వామివార్ల అష్టబంధనమహిసంప్రోక్షణ(కుంభాభిషేకం)మహొత్సవంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించేలా ఏర్పాట్లు గావించడంతోపాటు సోమవారం అంకురార్పణతో ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ వ్యవస్థాపకధర్మకర్త ,మాజీ ఎమ్మెల్సీ, మాజీ జెడ్పిచైర్మెన్ బొమ్మిరెడ్డిరాఘవేంద్రరెడ్డి–కవితమ్మ దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు గోపాల్‌స్వామి, గౌతమ్‌స్వామిలు ప్రత్యేకపూజలతో ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్ది విద్యుత్‌దీపాలంకరణ గావించడంతోపాటు ద్వారాలకు పంచలోహ కవచాలను ఏర్పాటు చేశారు. యాగశాలను కూడా ఏర్పాటు చేశారు. ఈమేరకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్, మాజీ శాసనమండలి సభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షణలో ఆలయ భక్తమండలి సభ్యులు ఏర్పాట్లుచేశారు. 12సంవత్సరాల క్రితం రాఘవేంద్రరెడ్డి దాదాపు 1.5కోట్ల రూపాయలు వెచ్చించి ఆలయాన్ని సర్వాంగసుందరంగా నిర్మించి తిరుమల,తిరుపతి దేవస్థానం సహకారంతో స్వామి, అమ్మవార్ల విగ్రహాలను శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ఆయన చేతులమీదుగా ప్రతిష్టించారు. నాటినుండి అర్చకులు గోపాల్‌స్వామి, గౌతంస్వామిలచే నిత్యధూపధీపనైవేద్యాలు సమర్పిస్తుండగా భక్తులు విరివిగా వచ్చి స్వామి,అమ్మవార్లను సందర్శించుకుంటుండడం,దాంతోపాటు ప్రతినెలా మూలా నక్షత్రం సందర్భంగా వైకుంతద్వారదర్శనం ఏర్పాటు చేస్తుంటారు. ప్రముఖమైన పండుగలు, కార్తీకమాసం, మహాశివరాత్రి, ముక్కోటి ఏకాదశి, సంక్రాంతి, ఉగాది తదితర సందర్భాల్లో ఆలయాన్ని సర్వాంగసుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించి వివిద ప్రత్యేక ఏర్పాట్లు గావించి భక్తులు సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించేలా ఏర్పాట్లు చేస్తుండడం తెల్సిందే.కాగా ప్రత్యేకంగా ఈదపా కుంభాభిషేక మహొత్సవాలను భారీగా నిర్వహించనున్నామని, తిరుపతి,తిరుమల దేవస్థానంకు సంబంధించి 30మంది వేదపండితులు రానున్నారని రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. భక్తులు విరివిగా హాజరై ఉత్సవాల్లో పాల్గొనాలని, స్వామి,అమ్మవార్ల కృపాకటాక్షాలకు పాత్రులు



కావాలిని రాఘవేంద్రరెడ్డి కోరారు. ఆలయం నిర్మించి12సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈదపావార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా రాఘవేంద్రరెడ్డి ఏర్పాట్లు గావించారు. భక్తులు విరివిగా హాజరై స్వామి, అమ్మవార్లను సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని రాఘవేంద్రరెడ్డి కోరారు. నాలుగురోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని రాఘవేంద్రరెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం 6గంటలకు భగవత్‌ప్రార్థన, విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అజస్రదీపారాధన, మృత్సంగ్రహణం, మేధినీపూజ, అంకురార్పణము, హారతి , తీర్థప్రసాదవినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. ఏప్రెల్2వతేదీన ఉదయం 8గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యఆరాధనం, పౌండరీకఅగ్నిగుండంనందు అగ్నిప్రతిష్ట, అకల్మష, ప్రాయశ్చిత్తహెూమం, యజమాన, ఆచార్యవరణ:, రుత్విగ్రహణం, పంచగవ్యవప్రాసన, రక్షాబంధనం, హారతీ, సాయంత్రం కూడా ఇదేతరహా పూజలు, తీర్థప్రసాదవినియోగం కార్యక్రమాలుంటాయన్నారు. ఏప్రెల్3వతేదీ, 4వతేదీ కూడా ఇదేరకమైన ప్రత్యేక పూజలుంటాయని,4వతేదీ మధ్యాహ్నం 12.30గంటలకు కళా బృందాల వాయిద్యాలతో సాంప్రదాయవస్త్రధారణలతో మహిళల కోలాటాలతో బాణాసంచా శబ్దాలతో కోలాహలంగా స్వామివారి గ్రామోత్సవం(శేషవాహనసేవ) జరుగుతుందని రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఆలయం వద్ద, పట్టణ వీధుల్లో సర్వాంగసుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించడంతోపాటు ఆర్చ్‌లు కూడా ఏర్పాటుచేస్తున్నారు. శ్రీవారి గ్రామోత్సవంలో ఆయా ప్రాంతాల భక్తులు అక్కడే స్వామివారికి నైవేద్యాలు సమర్పించాలని, శ్రీవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

# పండుగులు సర్వమత సామరస్యానికి ప్రతీకలు

## ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ మనం చేసుకునే పండుగలు సర్వమత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని, అందరూ కలసి ఆనందంగా పండుగలు జరుపుకోవడం మన సాంప్రదాయమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం రాత్రి ఏఎస్ పేటలోని శ్రీ హజరత్ ఖాజానాయబ్ రసూల్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ హజరత్ ఖాజానాయబ్ రసూల్, దొరసానమ్మల సమాధులకు పూలచద్దర్లను సమాధులపై ఉంచి ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లీం సోదరులతో కలసి ప్రత్యేక దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుందని, దానికి ప్రధాన కారణం దివ్య ఖురాన్ ఈ మాసంలో ఆవిర్భవించడమేనని అన్నారు. అనంతరం మైనారిటిలతో కలసి ఇఫ్తార్ విందును స్వీకరించారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ బి







పద్మజా రెడ్డి జె సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి ముస్లిం సోదరులు మండల కో ఆప్షన్ సభ్యులుసయ్యద్ సందాని భాషా సయ్యద్ జునైద్ భాష ఇమ్రాన్ షేక్ రియాజ్ అహ్మద్ షేక్ షేక్ షౌకత్ అలీ షేక్ జాకీర్ పి ముజీర్ పి ఖాదర్ షేక్ షేరాజ్ ఆత్మకూరు మండల జెసిఎస్ కన్వీనర్ ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆదిశేషయ్య డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ప్రణీత్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## రాజగోపాల్ రెడ్డికి బ్రహ్మ రథం పడుతున్న మండల ప్రజలు




**కొండాపురం మేజర్ న్యూస్::::**మండలం ఇస్కదామెర్ల గ్రామంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయసంకల్పయాత్ర ఎన్నికల విజయ సంకల్ప యాత్ర గ్రామాల లో ప్రజల నుంచి స్పందన లభించింది అలాగే ప్రచారం జాతరగా సాగిందిప్రచారం ఆద్యంతం ప్రచార రథం ముందు భారీ బైక్ ర్యాలీ పూల వర్షం కురిపిస్తూ టపకాయల మోత వందలాది మంది ప్రజలు మండుటెండ ని లెక్కచేయకుండా ప్రచారం లో పాల్గొన్నారు రానున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు గా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఎంపి గా విజయసాయిరెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపిన్చుకున్టాము... ఇస్కదామెర్ల ప్రజలు వెలి గండ్ల పంచాయతీ ప్రజలను కోరారుంక్షేమ సామ్రాట్ జగనన్న అభ్యర్ధి గా ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా నన్ను ఎంపి గా విజయసాయి రెడ్డి ఆసీర్వదిమ్చన్డి... ఉదయగిరి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తా... మండుటెండలో లెక్కచేయకుండా ఇంతటి ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు... ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పింఛన్లు పంపిణీ కి వాలంటీర్ల ని దూరం చేయడం చంద్ర బాబు కుట్రలో భాగమే అలాగే ప్రజల్లో నిరాశ, పింఛన్లు పంపిణీ తెలుగుదేశం అడ్డుకోవడమే కారణంఅవ్వ తాత లు, వికలాంగులు గోడు చంద్ర బాబు కి ఆయన కూటమికి తగలక మానదుప్రజలారా ఒక్క విషయం నిశితంగా గమనించండి... పొరపాటున తేదేపా కి ఓటు వేస్తే ప్రజల చెంతకు అందుతున్న సంక్షేమ పథకాల కొరకు గతంలో మాదిరిగా బాబూ జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాలివాలంటిర్లు పింఛన్లు పంచకుండా చేసి బాబు ఆయన కూటమి పైశాచిక ఆనందం పొందుతుందివాలంటీర్ల విలువ పూర్తి గా అర్ధం అయ్యే సమయం ఆసన్నమయ్యిన్దిప్రజలారా గమనించండి ఈ కుట్రదారి బాబూ కి తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన అన్నారు

పథకాలు అవినీతి రహితం గా ప్రజలకి చేర్చే జగనన్న ప్రభుత్వం కి అండగా నిలవండి.. బాబూ అండ్ కో కి తగిన బుద్ధి చెప్పండి అన్నారు అలాగేమే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేయనున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి అను నాకు ఎంపీగా పోటీ చేయుచున్న విజయసాయి రెడ్డి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు

## ఆర్,ఎస్,ఆర్ లో ఘనంగా కార్నివాల్ 2కె24.



**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో "ఆర్,ఎస్,ఆర్ కార్నివాల్ 2కె24" పేరుతో యూత్ హంగామా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యూత్ హంగామా నందు వివిధ స్టాల్స్ అంటే జ్యూక్ బాక్స్, ఫ్లవర్ స్టాల్, కాయిన్ ఇన్ ది బకెట్, హిట్ ది గ్లాస్, రింగ్ రాజా ఫుడ్ కోర్ట్, జ్యూస్ స్టాల్ వంటి స్టాల్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా వారు మాట్లాడుతూ జ్యూక్ బాక్స్ సౌండ్ తో క్యాంపస్ అంతా ప్రతిధ్వని ఇచ్చిందని, రకరకాల రుచులతో ఫుట్ కోర్ట్ ప్రత్యేకత చాటుకుందని, ఇంకా రింగ్ రాజా స్టాల్, హిట్ ది గ్లాస్ స్టాల్స్ విద్యార్థిని విద్యార్థులను ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ ప్రోగ్రాం వల్ల వ్యాపార లావాదేవీలను విద్యార్థి దశలోనే నేర్చుకొనుటకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. సాయంత్రం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొంనారు. ఈ కార్యక్రమములో అడ్మినిస్ట్రేషన్ అధికారి ఆర్ వి రమణ రెడ్డి, కార్నివాల్ కన్వీనర్ వి. సునీల్ రెడ్డి అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వలంటీర్ల వ్యవస్థతో ప్రజలందరికీ లబ్ధి.....



### పెన్షన్ ల నిలిపివేతకు కారణం తెలుగుదేశం పార్టీ దే - మేయర్ స్రవంతి జయవర్ధన్

**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్ )**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నతమైన ఆలోచనలతో రూపొందించిన సచివాలయ వ్యవస్థలో కీలకమైన వలంటీర్ల సేవలతో ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని నగర పాలక సంస్థ గౌరవ మేయర్ శ్రీమతి స్రవంతి జయవర్ధన్ తెలియజేసారు. స్థానిక బుజబుజ నెల్లూరులో నెల్లూరు పార్లమెంటు సభ్యులు విజయసాయి రెడ్డి గారు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గారిని 2024 సాధారణ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ తరపున విజయకేతన జెండా ఎగరవేయాలని అందులో భాగంగాఎన్నికల ప్రచార కార్యక్రమంలో మేయర్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వలంటీర్ల ద్వారా గడప గడపకు అందుతున్న సంక్షేమాన్ని అడ్డుకునేందుకు తెలుగుదేశం పార్టీ కుట్రలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవ్వా తాతలకు పెన్షన్ అందించడంలో కావాలని జాప్యం చేయిస్తూ వృద్ధులకు, వికలాంగులకు పలు రకాల ఇబ్బందులను గురిచేస్తున్నారని వెల్లడించారు. అనారోగ్య సమస్యలు ఉన్న వయో వృద్ధులు, వికలాంగులు ఇంటి దగ్గరే వలంటీర్ల ద్వారా పెన్షన్ అందుకునేందుకు బదులుగా సచివాలయాల వద్ద పడిగాపులు కాసేలా చేయడం బాధాకరం అని వారు ఆవేదన చెందారు. ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు కలిసి కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి గారు, 25వ డివిజన్ స్థానిక వైఎస్సార్ సిపి ఇన్చార్జి నవాబ్ జాన్ గారు, వైఎస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంతియాజ్ మాకు అండగా నిలవాలి

- ఇఫ్తార్ విందుకు ఆహ్వానించడం సంతోషకరం
- రంజాన్ మాసంలో ముస్లింలను గౌరవించాలి
- వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే
- ముస్లింలందరికి అండగా ఉంటాం
- మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ
- టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తా - మదీనా వాచ్ అధినేత ఇంతియాజ్
- మదీనా వాచ్ అధినేత ఇంతియాజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న.. ఎంపీ వేమిరెడ్డి, నారాయణ, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించు కొని...మదీనా వాచ్ షోరూమ్ అధినేత ఇంతియాజ్ అహ్మద్... నెల్లూరులోని తన నివాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారందరూ ఇంతియాజ్ నివాసానాకి చేరుకున్నారు. ముందుగా వారికి ఇంతియాజ్ అహ్మద్ అపూర్వ స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు ..అనంతరం భారీగా బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు.. అనంతరం... ఇంతియాజ్ తో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. చివరగా... ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... రంజాన్ మాసంలో...ఇంతియాజ్ తమకు సపోర్ట్ చేస్తానని ప్రకటించడం చాలా సంతోకరమన్నారు. మదీనా వాజ్ ఇంతియాజ్ నెల్లూరులో ఓ బ్రాండ్ అని చెప్పారు. ఇంతియాజ్ మంచి వ్యక్తి అని ప్రశంసించారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో...ముస్లింలందరూ ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తుంటారని...ఆ మాసంలో వారందరిని మనం గౌరవించాలన్నారు. నారాయణ మాట్లాడుతూ...ముందుగా ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మాసం...ముస్లిం సోదరులందరికి ఎంతో పవిత్రమైన మాసం అని తెలిపారు. సూర్యోదయం నుంచి సూర్య అస్తమం వరకు ఎంతో నిష్ఠతో ఉంటూ ఉపవాసం చేయడం గొప్ప విషయమన్నారు. మా అందరిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించడం సంతోషంగా ఉందని...అందుకు ఇంతియాజ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు. అదే విధంగా ఇంతియాజ్..ఆయన అనుచరులందరూ తమకు మద్దతు తెలపడం సంతోషంగా ఉందని...రానున్న ఎన్నికల్లో వారందరి సహాయ సహకారాలని ఆయన కోరారు. అలాగే 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముస్లింల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే...నేను మంత్రిగా ఉన్న సమయంలో బారాషహీద్ దర్గాను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దానని గుర్తు చేశారు. అలాగే 2015 నుంచి 2019 వరకు అభివృద్ధి చేసుకుంటూ వచ్చామని...ముఖ్యంగా భక్తుల కోసం మంచి ఘాట్ , రోడ్లు, కమ్యూనిటీ హాల్, శాశ్వత మరుగుదొడ్లు ఇలా ఎన్నో సౌకర్యాలను దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. దీంతో 2019లో జరిగిన రొట్టెల పండుగకి సుమారు 20 లక్షల మందికి పైగా భక్తులు వచ్చారన్నారు. రూ. 8 కోట్ల రూపాయలతో షాదీ మంజిల్ కి శ్రీకారం చుట్టామన్నారు. మా ప్రభుత్వ హయాంలోనే షాదీ మంజిల్ ఎంతో అద్భుతంగా నిర్మించారని...దానిని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలా ముస్లిం సోదరుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని...రాగానే....నిరుపేదలైన ముస్లింల డెవలప్ మెంట్ కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.... స్వతంత్రం వచ్చిన ఇంతియాజ్ తండ్రి ఇస్మాయిల్ ఓ చిన్న వాచ్ షాప్ పెట్టి...అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేవారని గుర్తు చేశారు. అదే సేవా స్ఫూర్తిని తన కుమారులుకి కూడా నేర్పించడం గొప్పతనమని ఇస్మాయిల్‌ను కొనియాడారు. మేమిద్దరం చిన్నప్పటి నుంచి మంచి మిత్రులమని గుర్తు చేశారు. అందరితో సేవాభావంతో ఉండే వ్యక్తి ఇంతియాజ్ అని చెప్పారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ...నెల్లూరులో మదీనా వాచ్ అంటేనే ఒక బ్రాండ్ అని అన్నారు. ఇంతియాజ్ అహ్మద్ మంచి సేవా గుణం కలిగిన మంచి వ్యక్తి అని కొనియాడారు. మమ్మల్ని అందరిని ఇఫ్తార్ విందుకి ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా రానున్న ఎన్నికల్లో వేమిరెడ్డికి, నారాయణకి, నాకు మద్దతు తెలుపుతూ మమ్మల్ని గెలిపించమని కోరడం సంతోషకరమని...ఈ ఎన్నికల వేళ ఇంతియాజ్ చేసిన సాయం ఎప్పటికి గుర్తించుకొని ఉంటామని హామీ ఇచ్చారు. ముందుగా మదీనా వాచ్ అధినేత ఇంతియాజ్ మాట్లాడుతూ... ఇఫ్తార్ విందు రావాలని నేను ఆహ్వానించినందుకు వేమిరెడ్డి, నారాయణ, అజీజ్, కోటంరెడ్డిలు మా నివాసానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో... వారికి గెలుపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

## మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో కవాతు







**వరికుంటపాడు మేజర్ న్యూస్** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహిస్తామని ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేల్పుల గిరిబాబు అన్నారు సోమవారం మండల కేంద్రమైన వరికుంటపాడు, తిమ్మారెడ్డిపల్లి, విరువురు, పెద్దిరెడ్డిపల్లి, జి కొండారెడ్డిపల్లి గ్రామాలలో వరికుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ బి తిరుపతయ్య ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు మాట్లాడుతూ 13 నా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సమస్యాత్మకమైన గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు ఎన్నికలవేళ ఓటర్లను ఇబ్బందులకు గురిచేసిన, భయభ్రాంతులను గురిచేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని సీఐ గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలోకానిస్టేబుల్ లోకసాని ప్రసాదు, నారాయణ, కేంద్ర బలగాలు తదితరులు పాల్గొన్నారు

### అవ్వా, తాత, వికలాంగులకు ఫించ న్ల ను దూరం చేసిన చంద్రబాబు. మేకపాటి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** అవ్వా తాత వికలాంగుల కు ఫించన్ల ను దూరం చేసింది చంద్రబాబు నాయుడు అని ఉదయగిరి వైసిపీ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైసిపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్టంలోని ప్రజలు వాలంటీర్ల సేవలు ఒకటో తారీకు అవ్వా తాత వికలాంగులకు ఫింఛన్లు పంపిణీ చేస్తే జగనకు ఎక్కడ మంచి పేరు వస్తుందో అని చంద్రబాబు నాయుడు, నిమ్మగడ్డ రమేష్ లు ఈసీకి ఫిర్యాదు చేసి పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలను వాలంటీర్ల ద్వారా అందకుండా కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు. వాలంటీర్లు ఫింఛన్లు పంచకుండా చేసిన బాబు ఆయన కూటమి పై శాచిక ఆనందం పొందుతూన్నరన్నారు. వాలంటీర్ల విలువ పూర్తిగా ఆర్ధం అయ్యే సమయం ఆసన్నమయిందన్నారు. ప్రజలు చంద్ర బాబుకు బుద్ది చెప్పే సమయం ఆసన్నమయిందన్నారు సంక్షేమ పథకాలు అవినీతి రహితం గా ప్రజలకు చేర్చే జగన్నప్రభుత్వం కు అండగా నిలబడాలని ఆయన ప్రజలను కోరారు. బాబు అండ్ కొడుకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ గానపంట ఓబుల్ రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి జెసిఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి దాసరిపల్లి సర్పంచ్ గౌస్ మోదిన్ పెంచలయ్య గోగుల శ్రీనివాసులుతిరుపతి తదితరులు పాల్గొన్నారు

### సచివాలయాల ద్వారా పెన్షన్లు పంపిణీ - జడ్పీసీఈవో కె. కన్నమనాయుడు.



**ఉదయగిరిమేజర్ న్యూస్.** సార్వత్రిక ఎన్నికల నిర్వహణను దృష్టిలో వుంచుకుని ఎన్నికలకమీషన్ ఆదేశాలమేరకు బుధవారం నుండి గ్రామసవివాలయ సిబ్బందిచే సచివాలయాల్లో పెన్షన్లు పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలని జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కె. కనకనమనాయుడు పేర్కొన్నారు. ఆయన సో మవారం ఉదయగిరి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయాన్న ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా పలు రికార్డులు పరిశీలించి ఎంపీడీవోఈశ్వరమ్మకు పలు సూచనలు అందించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఉత్తర్వులమేరకు వలంటీర్లద్వారా పెన్షన్లు పంపిణీ ప్రక్రియ నిలిపి వేసిందన్నారు. సంబంధిత అధికారులు వలంటీర్లవద్దవున్న సెల్ ఫోన్, స్వీమ్ కార్డులు చేసుకవాలన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వెంటనే స్వాదీనం కార్యాలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. కమిషన్ ఆ దేశాలమేరకు పెన్షన్లు లబ్దిదారులకు పంపిణీ చేయాలన్నారు. వీటికి సబంధించి మార్గదర్శకాలు త్వరగా వెలువడుతాయన్నారు. పెన్షనుదారులు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

### అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో మార్పులు

**ఉదయగిరి మేజర్ న్యూస్.** వేసవిదృష్టి అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో సమయాలను మార్పు చేస్తున్నట్లు సి డిపి ఓ పచ్చవ లావణ్య సోమవారం ప్రకటన పేర్కొన్నారు ఈ నెల 4నుంచి మే 31వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాలు ఉదయం 8నుంచి 12 గంటల వరకు అలాగే మేఒకటి నుంచి 15వ తేదీ వరకు అంగన్వాడీ కార్యకర్తలకు 16 నుంచి 31 వరకు ఆయాలకు వేసవి సెలవులు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.

# వైకాపా విజయం కోసం స్వేచ్ఛగా ప్రచారం చేస్తాం.

## రాజీనామా చేసిన పదిమంది గ్రామ వాలంటీర్లు.



**ముత్తుకూరు ఏప్రిల్ 1( మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యేగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ఘన విజయం సాధించాలని కోరుతూ స్వేచ్ఛగా స్వతంత్రంగా పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచారం చేస్తామని ఈ విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తే లేదని డమ్మాయిపాలెం గ్రామపంచాయతీ గ్రామ వాలంటీర్లు సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం 8 మంది మహిళా వాలంటీర్లు మరో ఇద్దరు యువ వాలంటీర్లు రాజీనామాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. నారికేళ్ళపల్లి గ్రామ సచివాలయంలో డిడిఓ రావుల వెంకటేశ్వర్లకు వాలంటీర్లు రాజీనామా లేఖలను అందజేసి తమ రాజీనామా ఆమోదింప చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాముల శ్రీనివాసులు, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సమక్షంలో ఈ గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళ గ్రామ వాలంటీర్లు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమర్ధ్వంతంగా అర్హులకు అందజేసి పార్టీలకు అతీతంగా పనిచేస్తున్న గ్రామ వాలంటీర్ల పై కేంద్రాన్నికల సంఘం నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టడం మంచి పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు విధులకు దూరంగా ఉండాలని ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని మహిళా వాలంటీర్లు ప్రశ్నించారు. ఎంతోమంది వృద్ధులకు వికలాంగులకు ప్రతి నెల ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇస్తున్న గ్రామ వాలంటీర్లు పట్ల వివక్షత చూపడం న్యాయమా అంటూ ప్రశ్నించారు. ఇకపై ప్రచారాన్ని సాగిస్తామని రాజీనామాలు చేసిన గ్రామ వాలంటీర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# ఫీడే ఏరిన ఇంటర్నేషనల్ మాస్టర్ రామ్ లికిత్ కు అభినందనలు.



**నెల్లూరు స్పోర్ట్స్ న్యూస్:** నగరంలోని భాష్యం స్కూల్ 8వ తరగతి విద్యార్థి మకం రామ్ లికిత్ ఫీడే-ఏరిన ఇంటర్నేషనల్ మాస్టర్' టైటిల్ గెలుపొందడం పై రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. సుమన్ హర్షం వ్యక్తం చేసారు. కోవిడ్-19 సమయంలో ప్రపంచ చదరంగం సమాఖ్య(ఫీడే) వారు అన్లైన్ నందు కూడా మంచి ప్రతిభ ప్రదర్శించిన వారికి ఆధికార టైటిల్ ను బహుకరిస్తున్నారు. అందులో బాగంగా జిల్లాల్లో మొట్టమొదటిసారిగా ఏరిన ఇంటర్నేషనల్ మాస్టర్ గా రామ్-లికిత్ సాదించి జిల్లాలోని వర్ధమాన జూనియర్ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చారని ఆయన కొనియాడునారు. ఈ సందర్భంగా నేడు స్థానిక చిల్డ్రన్ పార్కు రోడ్డు నందు గల రాష్ట్ర చెస్ అసోసియేషన్ పరిపాలన కార్యాలయం నందు రామ్ లికిత్ కు ఫీడే టైటిల్ బహుకరించి, పుష్పగుచ్ఛంతో సుమన్ సత్కరించారు. అలాగే రామ్ లికిత్ ను మంచి క్రీడాకారుడిగా తీర్చిదిద్దిన తల్లిదండ్రుల కృషిని, కోచ్ ప్రదీప్ శిక్షణను ప్రతేక్యంగా ప్రశంసించారు. పై కార్యక్రమంలో మకం రాజేష్-దుర్గ, వి. ప్రదీప్, యస్.వెంకటేష్, ఆర్జున్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభ్యర్థులు విపిఆర్.. కాకర్ల పర్యటనని జయప్రదం చేయండి

### జిల్లా టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు వంటేరు జయ చంద్రా రెడ్డి



**జలదంకి, మేజర్ న్యూస్:-** కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు బ్రాహ్మణక్రాక పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజాగళం కార్యక్రమానికి వచ్చేయుచున్న నెల్లూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ ల పర్యటనని జయప్రదం చేయాలని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. నేడు సాయంత్రం 4 గంటలకు జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతీ పరిధిలోని తొమ్మిదో మైలు నుండి బ్రాహ్మణక్రాక వరకు బీకే అగ్రహారం మీదుగా తెలుగుదేశం పార్టీ రోడ్ షో, బహిరంగ సభ జరుగుతుందన్నారు. 9వ మైలు సెంటర్ వద్ద నుండి టిడిపి- బిజెపి- జనసేన ఉమ్మడి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి గా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ మరియు కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి లకి స్వాగతం తెలుపుతూ బ్రాహ్మణక్రాక వరకు రోడ్ షో మీటింగ్ జరుగుతుందని తెలిపారు. మండలం లో అన్ని పంచాయితీ లోని టిడిపి-జనసేన-బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమం ను జయప్రదం చేయాలని వంటేరు జయ చంద్రా రెడ్డి కోరారు.

# తండ్రి కోసం తనయుడి ముమ్మర ప్రచారం

## రజిత ప్రచారానికి విశేష స్పందన



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-**తండ్రి కోసం తనయుడు ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తనయుడు నల్లపురెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి దూసుకుపోతున్నాడు. రామచంద్రపురం లో సోమవారం అయిన గడపగడపకు తిరుగుతూ ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. తన తండ్రి ప్రసన్నకుమార్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చెబుతూ ప్రజలను ఆకర్షించే విధంగా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ఆయా గడపకు ఏమేమి లబ్ధి చేకూరింది అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వంలో సంక్షేమం ప్రజల చెంతకే వస్తుందని పునరుద్ఘాటించారు. ప్రజల చూపు వైసీపీ వైపే ఉందన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయడం స్థలాలు పెన్షన్లు అందజేశారు అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అందించింది అన్నారు. అమ్మ ఒడి విద్యాదేవన నాడు నేడు అనేక కార్పొరేషన్ల ద్వారా 45 సంవత్సరాలు నిండిన వారికి నగదును సైతం అందించామన్నారు. పథకాలన్నీ కొనసాగాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకోవాలి అన్నారు. రజిత్ రెడ్డి చేస్తున్న ప్రచారానికి ప్రజల వద్ద నుండి విశేష స్పందన వస్తోంది. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మోర్ల సుప్రజా, మోర్ల మురళి, కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్ యాదవ్, చలవంచర్ల శ్రీదేవి, మోర్ల జయంతి, అనంతమ్మ, షేక్ షకీల బేగం, బెల్లం మల్లారెడ్డి, రాచూరి సత్యనారాయణ, చలవంచర్ల పెంచలయ్య తదితరులు ఉన్నారు.

# వైసీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా శ్రమిద్దాం..

### వైసీపీ మహిళా నేత తిప్పారెడ్డి ఇందిరమ్మ నివాసంలో

### వైసీపీ యువ నేత మేకపాటి అభినవ్ రెడ్డి



**జలదంకి, మేజర్ న్యూస్:-** మే 13న జరగనున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేయనున్న నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేణుంభాక విజయసాయి రెడ్డి ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం శ్రమిద్దామని ఉదయగిరి వైసీపీ యువనేత మేకపాటి అభినవరెడ్డి వైసిపి నేతలకు పిలుపునిచ్చారు. సోమవారం వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి తో కలిసి జలదంకి మండలంలోని పలు గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ నివాసానికి చేరుకొని జలదంకి మండల రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ప్రతి ఒక్కరూ విభేదాలను వీడి పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం గట్టుపల్లి పంచాయతీ లోని కర్కోళపాలెం గ్రామానికి చేరుకొని అక్కడ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోపన్నపాలెం సర్పంచ్ గండు వెంకారెడ్డి నివాసానికి వెళ్లి వైసిపి నాయకులతో మాట్లాడారు. గోపన్నపాలెం గ్రామానికి చెందిన సంఘన సురేష్, ఓరుగంటి కృష్ణారెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వాళ్ళ కుటుంబ సభ్యులని పరామర్శించారు. కేశవరం, చిన్నక్రాక, వేములపాడు పంచాయతీలలో పర్యటించి అక్కడ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవెల్లి మాలకొండా రెడ్డి, ఒంటేరు రామచంద్రారెడ్డి, వట్టికాల బాలయ్య, ప్రసాద్ నాయుడు, వాకా శ్రీనివాసరెడ్డి, గుమ్మలంపాటి సుబ్బారావు యాదవ్, గుమ్మలంపాటి కళ్యాణ్, మాల్యాద్రి రెడ్డి, గట్టుపల్లి సర్పంచ్ మహదేవ్, ఎంపీటీసీ మాల్యాద్రి మరియు సోషల్ మీడియా కోకన్వీనర్ నేలపాటి మహేంద్ర, ఎస్సీ సెల్ నాయకులుఒంగోలురాఘవేంద్రవైఎస్ఆర్సిపికార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ అరాచకాలకు తెలుగుదేశం భయపడదు

### దేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి



**వింజమూరు మేజర్ న్యూస్** వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలకు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు బెదరని ధైర్యంతో ఉంటారని తెలుగుదేశం మండల కన్వీనర్ వంగటి రఘునాథరెడ్డి తెలిపారు సోమవారం మండలంలోని కాటేపల్లి ఎంపీటీసీ పల్లా పురుషోత్తం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మండల బోర్డు కన్వీనర్ వనిపెంట వెంకటసుబ్బారెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మారిన ఎంపీటీసీ సభ్యుని దిష్టిబొమ్మను తగలబెట్టిన విషయం తెలిసిందే ఈ విధంగా వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలు సిగ్గుమాలినతనంగా ఉన్నాయని ధైర్యం ఉంటే ఎదురుగా వచ్చి ఎదుర్కోవాలని దిష్టిబొమ్మలు కాల్చడంతో ఏం ఒరుగుతుందని ఉన్నారు మీరు చేసే దౌర్జన్యాలకు రౌడీయిజానికి తెలుగుదేశం కార్యకర్తలు భయపడరని తెలిపారు పార్టీ మారడం అది వ్యక్తిగత హక్కు అని ప్రభుత్వం నచ్చకపోయినా నాయకుల నచ్చకపోయినా పార్టీ మారడం సహజమన్నారు ఒకరు స్వేచ్ఛను కాలు రాయడానికి ఎవరికీ హక్కు లేదన్నారు మీ యొక్క వింత పోకడలు వికృతి చేష్టలు మానుకొని మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చూపి ప్రజల్లో నిలవాలన్నారు కనీసం మర్యాద కలిగిన వారైతే ఇలాంటి సిగ్గుమాలిన పనులు చేయరని ఆయన అన్నారు ఇకనైనా ఇలాంటి దురాగతాలను మానుకొని మంచిగా మెలగాలని హితవు పలికారు అలాగే తన స్వప్రయోజనాలను కూడా మానుకొని కన్న భూమికి ఏదైనా సేవ చేయాలనే ఉద్దేశంతో ఆదాయాన్ని కూడా వదులుకొని ప్రజల కోసం ప్రజల ముందు నిలబడిన మన ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ అలాగే వీ పి ఆర్ ట్రస్టు ద్వారా ప్రతి పల్లెకు శుద్ధినీరు అందించే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే మనసున్న మనిషి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపీగా సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించుకోవలసిన అవసరం ఉందని తెలిపారు మండల బోర్డు కన్వీనర్ వనిపెంట వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మండల కమిటీ ఒక నిర్ణయానికి వచ్చి మూడో వంతు ఎంపీటీసీలు ప్రజా గళం సందర్భంగా చంద్రబాబు వింజమూరు వచ్చిన కార్యక్రమంలో ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు పార్టీ మారిన కాటేపల్లి బిసి ఎంపీటీసీ సభ్యుడైన పల్లా పురుషోత్తం దిష్టిబొమ్మను తగులబెట్టడం వైసిపి నాయకుల సిగ్గుమాలిన పనికి నిదర్శనం తెలిపారు ఎన్నికల సమయంలో రౌడీయిజం భయానక పరిస్థితులను కల్పించి ప్రజలను ఆందోళన గురి చేసేందుకు మీరు చేసే ప్రయత్నాలను సాగనివ్వనని తెలిపారు మీకు ధైర్యం ఉంటే వింజమూరులో ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేద్దామని అక్కడ ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు కేవలం దిష్టిబొమ్మలు తగలబెట్టడం ప్రజలను భయాందోళన గురి చేయడం ఇది సభ్యత కలిగిన పద్ధతి కాదన్నారు కావున పంచాయతీ ప్రజలు ఆలోచించి ప్రజాసేవకులు కావాలో ప్రజా కంటకులు కావాలో నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు తెలుగుదేశం కార్యకర్తలు ఎలాంటి భయాలకు లోను కావద్దని ధైర్యంగా ఉండే వైసీపీ అరాచకాలను ఎదుర్కొని కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా గెలిపించుకునేందుకు సర్వం సహాసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొల్లా పురుషోత్తం జయంత్ రెడ్డి వై భవాని చల్ల శ్రీనివాసులు యాదవ్ గూడా నర్సారెడ్డి దాట్ల కృష్ణారెడ్డి జి రామకృష్ణారెడ్డ పల్లా మల్లికార్జున మండాది రాఘవరెడ్డి ఎం పెద్ద రాఘవరెడ్డి గంగిరెడ్డి హరి వింజమూరు పట్టణాధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి బీసీ నాయకులు వేణుగోపాల్ మాధవ కొండపల్లి వెంకటేశ్వర్ నాయుడు మాధవ నగర్ బీసీ కాలనీ యూత్ ఇతర తెలుగుదేశం కార్యకర్తలు ఉన్నారు

## మండలంలో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేద్దాం- బసిరెడ్డి కృష్ణారెడ్డి



**సీతారామపురం మేజర్ న్యూస్**మండలంలోని 14 పంచాయతీలలో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేద్దామని మండల ఉపాధ్యక్షులు బసిరెడ్డి కృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు మండల పరిధిలోని బాలాయపల్లి, రంగనాయుడు పల్లి గ్రామాలలో ఉదయగిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నీ గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీతారాంపురం మండలంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఎలాగో గెలవలేమని ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. జగనన్న అసెంబ్లీ ఎన్నికల్లో పదివేల మెజార్టీ సాధించి, రాజగోపాల్ రెడ్డి గెలుపులో సీతారాంపురం మండలం పాత్ర కీలకంగా ఉండాలని తెలిపారు. మండలంలో సుమారు పది పంచాయతీలలో తెలుగుదేశం పార్టీలకి ఏజెంట్ లు సైతం కరువయ్యారని తెలిపారు. మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ పథకాలను ఒక్కసారి గుర్తు చేయాలని కోరారు. ఒకటో తారీకున ప్రతి అవ్వ తాతలకు ఇచ్చే పెన్షన్ ఎవరివల్ల జాప్యమైందో ,జగనన్న మరలా ముఖ్యమంత్రి కాకపోతే ప్రతినెల అవ్వ తాతలు పెన్షన్ దారులు పడే అవస్థలను ప్రతి ఒక్కరికి వివరించాలని తెలిపారు. వాలంటరీ వ్యవస్థ రాజకీయాలకతీతంగా ముఖ్యమైన జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడితే దానికి రాజకీయ రంగుపులిమి వాలంటీర్ల సేవలను ఎన్నికల కమిషన్ కు చెప్పి చంద్రబాబు నాయుడు అడ్డుకున్న విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఇంటికి అందించే జగనన్న నవరత్నాలు మరల అందాలంటే ఉదయగిరిలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఎమ్మెల్యేగా నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుంటేనే సాధ్యమవుతుంది అని తెలిపారు. త్వరలో మండలంలోని 14 పంచాయతీలలో విస్తృతంగా పర్యటించి సీతారాంపురం మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీని తిరుగులేని శక్తిగా చేస్తానని తెలిపారు.

## ఘనంగా బొబ్బేపల్లి జన్మదిన వేడుకలు.



**ముత్తుకూరు ఏప్రిల్ 1(మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త సీనియర్ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు నాయుడు జన్మదిన వేడుకలు ముత్తుకూరు మండల కేంద్రంగా సోమవారం సాయంత్రం ఘనంగా జరిగినాయి. మండల పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జనసైనికులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించి ఆయనకు జనసైనికులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సమన్వయకర్త బొబ్బేపల్లి మాట్లాడారు. పార్టీ నాయకత్వం ఈ కార్యక్రమం జరపడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే జనసైనికులు అంతా కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కూటమికి విజయం వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

# ప్రచారంలో జోరు పెంచిన డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు 3వ డివిజన్‌లో ప్రచార రథంపై పర్యటన**

**నారాయణకు ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు, ప్రజలు**

**భారీ గజమాలలు, పూలమాలలు, శాలువాలతో సత్కారం**

**రాష్ట్రంలో సుపరిపాలనకు చంద్రబాబు గెలవాలని**

**ఆకాంక్షించిన డాక్టర్ పొంగూరు నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 3 వ డివిజన్ ప్రశాంతినగర్, మధురనగర్, తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రివర్యులు, టీడీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. ఎన్నికల ప్రచారరథంపై ఆయన ఆయా ప్రాంతాల్లో ప్ర జ్చారం చేపట్టారు. నారాయణకు స్థానిక ప్రజలు, టీడీపీ శ్రేణులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. భారీ గజమాలలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో సిటీ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నా విజన్ కలిగిన నేత చంద్రబాబునాయుడు నాయకత్వం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరం ఉందని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా రాష్ట్ర సుపరిపాలన కోసం టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



**నెల్లూరు ( మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 41వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం అనంతరం ఆ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ముస్లిం వర్గాల పెద్దలు, ప్రముఖులు, వైస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాలంటీర్ సేవలకు అడ్డుకట్ట వేయడం సరికాదు

**ఎమ్మెల్యే మేకపాటి**

**పందిపాడులో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేకపాటి**

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను గడప దాటకుండానే అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందచేస్తున్న వాలంటీర్ సేవలను అడ్డుకట్ట వేసే విధంగా చేయడం సరికాదని, సామాజిక పింఛన్లు అందుకుంటున్న ప్రతి ఒక్కరి కష్టం మీకు తగులుతుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం ఏఎస్ పేట మండలం పందిపాడు గ్రామంలో ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు గత ప్రతిపక్ష ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా జన్మభూమి కమిటిల సిఫార్సు ఉండాల్సిందేనని, దీంతో ఎంతో మంది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వచ్చాక అర్హతే ప్రమాణీకంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారుసంక్షేమాభివృద్ధికి కోసం పందిపాడు పంచాయతీకి రూ.12.97 కోట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.30లక్షలు అభివృద్ధి పనులు మంజూరు చేయించామన్నారు. వైఎస్సార్ జల కళ ద్వారా 8 బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలా గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను, ప్రజలకు అవసరమైన సంక్షేమాన్ని అందచేశామని తెలిపారు రానున్న రోజుల్లో గ్రామంలో మిగిలిన సిమెంటు రోడ్లతో పాటు మౌళిక సదుపాయాలు పూర్తిగా కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. రైతులు కోరినట్లుగా సోమశిల ఉత్తరకాలువ నుండి సాగునీటి పైప్ లైన్ ఏర్పాటుతో పాటు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తామని, 4.50 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డునిర్మాణం తప్పక పూర్తి చేస్తామని వివరించారు. గ్రామస్తులు కోరిన విధంగా ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేస్తామని, రానున్న రోజుల్లో మళ్లీ ఆశీర్వదించాలని కోరారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమం ఏ ఒక్క రూపాయి అవినీతికి తావులేకుండా









అందించేందుకే సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని, గడప దాటకుండానే అవ్వతాతలకు పించను అందచేస్తూ వారి కళ్లలో వాలంటీర్లు ఆనందం చూశారన్నారు.ప్రస్తుతం వాలంటీర్ల సేవలను అడ్డుకునేలా ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో సామాజిక పించన్లు అందుకుంటున్న ప్రతి ఒక్కరూ కిలోమీటర్ల దూరం వెళ్లి పించను తెచ్చుకోవాల్సిన దుస్థితికి చేరుకున్నారన్నారు. మొదటి నుంచి వాలంటీర్లు చేస్తున్న సేవలు ప్రతిపక్షాలకు నచ్చడం లేదని, వారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూనే వచ్చారని, ఇప్పుడు వారి సేవలను నిలిపివేసేలా చేశారని అన్నారు. సామాజిక పించను కోసం ఇంటిలోనే ఎదురుచూస్తున్న అవ్వతాతలకు ఇది ఎంతగానో ఇబ్బందిని కలిగించే విషయమని గుర్తుంచుకోవాలన్నారు.సంక్షేమ పథకాలు గడప వద్దకే చేరాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నే రావాలనే విషయం ఈ అంశంతో ప్రజలందరికి అర్థమైందని, 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను తప్పక గెలిపిస్తారనే నమ్మకం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి ఎంపీపీ బి పద్మజా రెడ్డి జె సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి పందిపాడు సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి ప్రసాద్ రెడ్డి మండల నాయకులు ఏ కోటిరెడ్డి రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డిమండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ రియాజ్ అహ్మద్ సుర శ్రీనివాసుల రెడ్డి తిప్పిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గోసల శ్రీనివాసులు వెంకురెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఒక్క ఛాన్స్ ఇచ్చాం..మంచి గుణపాఠమే చెప్పారు

**- ఈ సారి ఆ తప్పు చేయం**

**- మా నారాయణ సార్‌నే గెలిపించుకుంటాం**

**- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవికి సమస్యల వెల్లువ**

**- 48,52వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి...నారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ...నెల్లూరు నగరం 52,48వ డివిజన్‌లో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా రమాదేవికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళాశక్తి, వీరమహిళలతో కలిసి డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి... నారాయణ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి... ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్‌కెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కానీ మాకు ఇళ్లు వచ్చాయని...వాటిని ఇస్తాం ఇస్తాం అని చెప్పి తిప్పుకుంటున్నారే తప్ప... ఇప్పటి వరకు ఇవ్వలేదని...అలాగే దోమలతో అల్లాడిపోతున్నామని, ఈ రెండు సమస్యలను పరిష్కరించాలని రమాదేవికి దృష్టికి ప్రజలు సమస్యలను తీసుకువచ్చారన్నారు. మాకంతా మంచి జరుగుతుందన్న ఉద్దేశంతో ఒక్క ఛాన్స్ ఇచ్చామని...మాకు మంచి గుణపాఠమే చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సారి అలాంటి తప్పు చేయమని...ఆ ఛాన్స్ ని మా నారాయణ సార్ కే ఇస్తామని...ఆయన వస్తేనే...మాకు ఇళ్లు ఇస్తారని...అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసి దోమల సమస్యను పరిష్కరిస్తామని ప్రజలే చెబుతుండడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆమె వెంట తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## మాదిగ జాతిని మోసం చేస్తున్న కృష్ణ మాదిగ

**.. మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పల్లాల శ్రీనివాసులు**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**మాదిగ జాతిని మందకృష్ణ మాదిగ అడుగడుగున మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని మన ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని జ్యోతి నగర్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30న మందకృష్ణ మాదిగ ఏర్పాటుచేసిన సభను మాదిగ సంఘాల జేఏసీ అడ్డుకుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. మాదిగులు అడ్డుకున్నారంటే మందకృష్ణ మాదిగకు ఎక్కడ పురువు పోతుందన్న సాకుతో ముఖ్యమంత్రి జగన్ పై ఆరోపణ చేస్తున్నారన్నారు. ఏప్రిల్ 7వ తేదీ గుంటూరులో మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సభను కూడా మాదిగ సంఘాలన్నీ ఒక తాటి మీదకు వచ్చి అడ్డుకుంటాయన్నారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ గోపి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ తెలంగాణ నుంచి ఏపీలోకి వచ్చిన ప్రతిసారి చంద్రబాబు నాయుడు ఆయనను అడ్డుకొని తెలంగాణలో వదిలారని నేడు ఏ విధంగా మద్దతు తెలుపుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మనఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కాకులూరి శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత, యూత్ అధ్యక్షుడు వన్నం కుమార్, తాళ్లూరి పృథ్వి, తాళ్లపాక ఏడుకొండలు, అధ్యక్షుడు ముట్లూరు శ్రీనివాసులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ముట్లూరు సుబ్రహ్మణ్యం, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆదూరు దామోదర్, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పోలేపల్లి రమణ రావు, ఎమ్మార్పీఎస్ నేతలు ఇండ్ల సుధాకర్, గున్నా రవి, గుంటక శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు